క్లుప్తంగా

జాతీయ జెండాతో ర్యాలీ



జెండా ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

బొబ్బిలి రూరల్: మండలంలోని నారాయణ ప్పవలస, కాశిందొరవలస గ్రామాల్లో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు భారీ జాతీయ జెండాతో గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల త్యాగాలను ఉపాధ్యాయులు వివరించారు.

ఉత్తమ సేవకుడిగా శ్రీరాములునాయుడు



అవార్డు అందుకుంటున్న చొక్కాపు శ్రీరాములునాయుడు

రామభద్రపురం: ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న చొక్కాపు శ్రీరాములునాయుడు విజయనగరంలో కలెక్టర్ సూర్యకుమారి చేతుల మీదుగా గురువారం ఉత్తమ సేవకుడిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములునాయుడిని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, ఎంపీడీఓ రమామణి అభినందించారు.

ఉపకార వేతనాల పంపిణీ



విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్ అందజేస్తున్న కెనరా బ్యాంక్ ప్రతినిధులు

బొబ్బిలి రూరల్: మండలంలోని అలజంగి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన యజ్జల దీపిక, యజ్జల ఆశాజ్యోతి, ఎర్రారపు పవిత్రలకు ఒక్కొక్కరికీ రూ. 2,500 చొప్పున మెరిట్ స్కాలర్‌షిప్‌లను కెనరా బ్యాంక్ బీఎం వెంకటేష్, అసిస్టెంట్ మేనేజర్ రవిచరణ్‌లు స్థానిక ఉప సర్పంచ్ పొట్నూరు లక్ష్మునాయుడు చేతుల మీదుగా పంపిణీ గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జేబీడీ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

జంతు సంరక్షణ చట్టాలపై అవగాహన



పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీ జయప్రకాష్

రాజాం సిటీ: జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా స్థానిక సంతమార్కెట్‌లో గురువారం జరిగిన వారపు సంతలో జంతు సంరక్షణ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న పశుసంవర్థక శాఖ ఏడీ బొత్స జయప్రకాష్ జంతు సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టాలను వివరించారు.

ఘనంగా వసంతపంచమి



అలజంగిలో సరస్వతీదేవికి పూజలు చేస్తున్న దృశ్యం

బొబ్బిలి రూరల్: మండలంలోని అలజంగి, పెంట, రాజచెరువువలస, తదితర గ్రామాలలో వసంత పంచమి పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు. అలజంగి జెడ్పీ పాఠశాలలో హెచ్‌ఎం జేబీడీ రాజు ఆధ్వర్యంలో సరస్వతీదేవికి పూజలు చేశారు. సమరసతా సేవా ఫౌండేషన్ డివిజన్ కార్యదర్శి ధూపం వాసు ఆధ్వర్యంలో పెంట, రాజచెరువువలస గ్రామాలలో సరస్వతీదేవి పూజలు నిర్వహించగా, మండలంలోని పలు పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసాలు జరిగాయి.

వీల్‌చైర్లు, ట్రై సైకిళ్ల పంపిణీ

బొబ్బిలి రూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద భవిత కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేకావసరాల చిన్నారులకు హియరింగ్ మిషన్లు, ట్రై సైకిళ్లు, వీల్‌చైర్లు ఎంపీపీ శంబంగి లక్ష్మి చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అల్లు భాస్కరరావు, ఎంఈఓ సీహెచ్ లక్ష్మణరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు, భవిత ఐఈఆర్‌టీ శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

మువ్వన్నెల రెపరెపలు

వాడవాడలా గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, రాజకీయ పార్టీల కార్యాలయాలు, విద్యా సంస్థల ప్రాంగణాలు మువ్వన్నెల జెండా రెపరెపలతో మురిశాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ పతాకం ఎగురవేసి, జెండావందనం చేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ ప్రత్యేకతను వివరించి, రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పలుచోట్ల చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

– బొబ్బిలి, రాజాం సాక్షి నెట్‌వర్క్



రాజాం: కొత్తవలస యూపీ స్కూల్‌లో గణతంత్ర వేడుకల సందడి



రాజాం సిటీ: మున్సిపల్ కార్యాలయం వద్ద విద్యార్థులకు స్వీట్లు తినిపిస్తున్న కమిషనర్ కృష్ణారావు



రామభద్రపురం: ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ రమామణి



బాడంగి: రెవెన్యూ కార్యాలయం వద్ద జాతీయ పతాకానికి సెల్యూట్ చేసస్తున్న తహసీల్దార్ బాలమురళీకృష్ణ



రాజాం సిటీ: పోలీస్‌స్టేషన్ ఆవరణలో జెండా వందనం చేస్తున్న పోలీసులు



వంగర: అరసాడలో ఉపాధి పనుల ప్రదేశంలో జెండా వందనం చేస్తున్న వేతనదారులు



బొబ్బిలి: కోర్టు ఆవరణలో జాతీయ నాయకులకు నివాళులర్పిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్, తదితరులు



బొబ్బిలి రూరల్: గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ సైనికులు, విద్యార్థులు



తెర్లాం: లోచర్ల హైస్కూల్‌లో ఆకట్టుకున్న విద్యార్థుల పిరమిడ్ ప్రదర్శన



బొబ్బిలి రూరల్: ఆర్డీఓ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఇన్‌చార్జ్ ఆర్డీఓ సుదర్శనదొర



సంతకవిటి: జెండా ఎగురవేస్తున్న ఎంపీడీఓ రఘునాథాచారి



బొబ్బిలి రూరల్: తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్, పక్కనే ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు



బొబ్బిలి: వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు



రాజాం సిటీ: కోర్టు సముదాయంలో జెండా వందనం చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి బాబు



రేగిడి: తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ కల్యాణ చక్రవర్తి, ప్రజాప్రతినిధులు



రాజాం: గణతంత్ర వేడుకల్లో తహసీల్దార్ విజయ భాస్కర్ తదితరులు



బాడంగి: పోలీస్‌స్టేషన్ వద్ద పతాకావిష్కరణ చేస్తున్న ఎస్సై జయంతి

రూ.89.18 కోట్లతో జలజీవన్ మిషన్ పనులు

- ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్

రాజాం: నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సదుపాయానికి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. గురువారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో రాజాం పట్టణం, మండలంలోని పార్టీ కార్యకర్తలందరితో సమావేశమైన వారు పార్టీ బలోపేతం, అభివృద్ధి పనులపై సమీక్షించారు. తొలుత గృహసారథుల నియామకంపై ఆరాతీశారు. ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ గృహసారథుల నియామకం త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధిపై జరిగిన సమీక్షలో రానున్న వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా మొత్తం రూ.89.18 కోట్ల వ్యయంతో జలజీవన్ మిషన్ పనులు చేపట్టి, ఇంటింటి కుళాయిల ద్వారా తాగునీరు అందిస్తున్నామన్నారు. దీనిని స్థానికంగా ఉన్న నేతలు బాధ్యతగా తీసుకుని, పనులు పూర్తయ్యేలా చూడాలని కోరారు. గతంలో 77 గ్రామాల్లోనే జలజీవన్ మిషన్ పనులకు ప్రతిపాదనలు ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా మరో 128 గ్రామాల్లో కూడా జలజీవన్ మిషన్ పనులకు ప్రతిపాదనలు చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు పి.శ్రీనివాసరావు, ఎల్.రాజగోపాలనాయుడు, పి.లక్ష్మణరావు, జెడ్పీటీసీ బి.నర్సింహులు, రాజాం పీఏసీఎస్ అధ్యక్షుడు వి.చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగులు

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం



ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

- 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే కంబాల జోగులు

రేగిడి: రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికే ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. మండలంలోని చిన్నలింగాలవలస గ్రామంలో గురువారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన మూడున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలని కోరారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల బాగు కోసం నిరంతరం పరితపిస్తున్నారని, ఆయన పాలనా కాలం ఓ స్వర్ణయుగమని ప్రశంసించారు. గతంలో టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వారికే పథకాలు అందేవన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఎంతో ముందుచూపుతో రాష్ట్రంలో ఏర్పాటు చేసిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలతో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలందుతున్నాయన్నారు. ఇప్పటివరకు అమలైన ఏ ఒక్క పథకంలోనూ ఇంతవరకు అవినీతి జరిగిందన్న దాఖలాలు లేవన్నారు. ఇదే ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమని, ఇదే ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని, సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు టి.అచ్చెన్నాయుడు, వి.జగన్‌మోహనరావు, సర్పంచ్ జి.అప్పలనాయుడు, ఎంపీటీసీ ఆర్.నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి రూరల్: ఆధార్ సేవలను ఈ ప్రాంత ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మండలంలోని చిత్రకోట బొడ్డవలస గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇకపై ఆధార్ అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ప్రజల అవసరాలకు గ్రామంలోనే కేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శంబంగి వేణుగోపాలనాయుడు, సీహెచ్ బొడ్డవలస, ఎ. వెలగవలస సర్పంచ్‌లు పి. వేలంగణి, టి. సత్యంనాయుడు, చొంగల రామకృష్ణ, త్రినాథ తదితరులు పాల్గొన్నారు.



ఆధార్ సేవలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు

నేత్రవైద్య శిబిరానికి విశేష స్పందన

సంతకవిటి: వైఎస్సార్ కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి వైద్యులు శిబిరానికి హాజరైన మొత్తం 112 మంది కళ్లను పరీక్షించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. 30 మందిని ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



సామూహిక అక్షరాభ్యాసం

బొబ్బిలి: వసంత పంచమి సందర్భంగా పట్టణంలోని విజేత పాఠశాల, సరస్వతీ శిశుమందిర్‌లలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. విజేత పాఠశాలలో 60 మంది విద్యార్థులకు కరస్పాండెంట్ రౌతు వాసుదేవరావు ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం చేయించారు. అలాగే సరస్వతీ శిశుమందిర్‌లో వేదపండితుడు మేడూరి శివరామకృష్ణ ఆధ్వర్యంలో స్కూల్‌కమిటీ అధ్యక్షుడు త్రిపురాన రంగారావు, శిశుమందిర్ రాష్ట్ర కమిటీ సభ్యులు క్రాలేటి రంగారావు ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం జరిగింది.

రైతు సమస్యలు పరిష్కరించాలి

బొబ్బిలి రూరల్: రైతు సమస్యలను పరిష్కరించాలని ఏపీ రైతు సంఘ అధ్యక్షుడు మర్రాపు సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు అన్నదాతలకు అన్యాయం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ గురువారం ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామినాథన్ కమిటీ సూచనల మేరకు అన్ని పంటలకు మద్దతు ధర ఇవ్వడంతో పాటు కౌలు రైతుల రుణాలు రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో పలు ప్రజాసంఘాలు, రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జీఓ 1 రద్దు చేయాలి

బొబ్బిలి: జీఓ ఒకటిని రద్దు చేయాలని కోరుతూ ప్రజాసంఘాల నాయకులు గురువారం స్థానిక అంబేడ్కర్ కూడలి వద్ద ఆందోళన చేపట్టారు. జీఓ జారీ చేసి ప్రజాపోరాటలకు చెక్‌పెట్టాలనుకోవడం హాస్యాస్పదమని సీపీఎం, సీపీఐ నాయకులు పి.శంకరరావు, బలస శ్రీను, ఎ.సురేష్, జె.రామారావు, మునకాల శ్రీనివాస్, తదితరులు అన్నారు.

ఎస్‌ఈబీ సిబ్బందికి జ్ఞాపికలు



జ్ఞాపికలతో ఎస్‌ఈబీ సిబ్బంది,అధికారులు

బొబ్బిలి రూరల్: నేర నియంత్రణలో ప్రత్యేక చొరవ చూపిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందికి ఎస్‌ఈబీ ఇన్‌స్పెక్టర్ ఆర్.జైభీమ్ గురువారం జ్ఞాపికలు బహూకరించారు. విధి నిర్వహణలో అంకితభావం చూపిన ఎస్సై పి.చిన్నంనాయుడు, హెచ్‌సీ బి.మాధవీదేవి, సిబ్బంది సీహెచ్ చంద్రప్రసాద్, పి.జయరామ్‌నాయుడు, బి.ఆదినారాయణ, వై.సరస్వతిలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మరింత బాధ్యతాయుతంగా సిబ్బంది పని చేయాలని ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ జైభీమ్ సూచించారు.

ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

- ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు

రామభద్రపురం: ఆధ్యాత్మిక వాతావరణం ఉన్నప్పుడే ప్రజలు ప్రశాంతంగా, సుఖసంతోషాలతో ఉండగలరని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. మండలంలోని కోటశిర్లాం పంచాయతీ పాడివానివలసలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆంజేయుడి విగ్రహాన్ని గురువారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావుతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డబ్ల్యూఎస్ రాయులు, కోటశిర్లాం ఎంపీటీసీ సభ్యుడు బి. ఎరకందొర, వైఎస్సార్‌సీపీ నాయకులు మరడ అప్పారావు, మీసాల రామారావు, బోను తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, చొక్కాపు లక్ష్మణరావు

రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

రేగిడి: మండలంలోని చిన్నలింగాలవనలస గ్రామంలో రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కంబాల జోగులు గురువారం భూమిపూజ చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యేకు ప్రధాన రహదారిని చేరుకునేందుకు వీలుగా గ్రావెల్ రోడ్డు, కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఆయన రూ.2 లక్షల నిధులు మంజూరు చేసి, రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీనిపై గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ టి.అచ్చెన్నాయుడు, మండల పార్టీ కన్వీనర్ వి.జగన్‌మోహనరావు, సర్పంచ్ జి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాజాం సిటీ: మండలంలోని పెనుబాక గ్రామంలో పెద్దవీధిలో సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు ఈ పనులు చేపడుతున్నట్లు జెడ్పీటీసీ బండి నర్సింహులు, సర్పంచ్ బండి బోడెమ్మ తెలిపారు. ప్రస్తుతం ప్రొక్లెయినర్‌తో రోడ్డు నిర్మాణ ప్రదేశాన్ని చదును చేస్తున్నామన్నారు. ఈ పనుల ప్రారంభంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

ప్రతి కుటుంబానికీ సంక్షేమం

- డిప్యూటీ సీఎం రాజన్నదొర

మెంటాడ: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికీ అందాలని ఉప ముఖ్యమంత్రి, గిరిజన శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. మండలంలోని పెదచామాలాపల్లి, బడేవలస గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల వల్ల ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరినదీ వివరిస్తూ, బుక్‌లెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గడప గడపకు.. కార్యక్రమంలో భాగంగా గుర్తించిన ప్రతి సమస్యనూ పరిష్కరిస్తామన్నారు. అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, లెంక రత్నాకర్, రాయిపిల్లి రామారావు, రాజప్పలనాయుడు, బాయి అప్పారావు, సర్పంచ్ మీసాల పార్వతి, భాయి తవుడమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు సువ్వాని విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ తాడ్డి రామునాయుడు, గుంట్రోతు శ్రీను, గండి సింహాద్రినాయుడు, ఎంపీడీఓ త్రివిక్రమ్, తహసీల్దార్ ఆదిబాబు, తదితరులు పాల్గొన్నారు



బడేవలసలో లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న మంత్రి రాజన్నదొర